
# చీకటి తొలగింది




## తిరుమలశ్రీ

**స్నేహితులతో కలిసి పెద్దాపురం మరిడమ్మ తీర్థానికని వెళ్ళిన రమణ కాసేపటికే తిరిగి వచ్చేసి మంచం ఎక్కడం వింతగొలిపింది నూకాలుకి. వెళ్ళేటప్పుడు ఎంత హుషారుగా వున్నాడో అంత చిరాగ్గానూ తిరిగి వచ్చాడు.**

కొడుకు వొంటిమీద చేయి వేసి చూసింది నూకాలు. "అప్పుడే తిరిగొచ్చేశావు, వొంట్లో బాగోలేదా రమణ బాబూ?" అనడిగింది తల్లడిల్లిపోతూ.

తల్లి చేతిని తోసి పడేశాడు రమణ. "నాకేం కాలేదుగానీ, నువ్వెళ్ళు" అన్నాడు విసుగ్గా.

రమణ పసివాడేం కాదు. ఏపుగా ఎదిగిన ఇరవై రెండేళ్ళ యువకుడు. నూకాలు, అప్పలరాజుల ఏకైక సంతానం. ఏమ్మే పాసయ్యాడు. ఉద్యోగాల వేటలో రెండేళ్ళ అనుభవం సంపాదించినవాడు.

కొడుకంటే పంచప్రాణాలూను నూకాలుకి. ఏడుకొండలూ కాలి నడకను ఎక్కి ఏడుకొండలవాడి 'కళ్యాణం చేయించుకున్నాక కడుపులో పడ్డాడని 'రమణ' అని పేరు పెట్టుకున్నారు. అపురూపంగా పెంచుకొచ్చారు. కొడుకు అలిగితే నూకాలు తట్టుకోలేదు. ఆమె ప్రాణం విలవిల్లాడిపోతుంది. నవ్వుతూ, తుళ్ళుతూ స్నేహితులతో పెద్దాపురం జాతరకని వెళ్ళినవాడు, అంతలోనే తిరిగొచ్చేసి చిరాగ్గా మంచం ఎక్కడం ఏదో కీడును శంకించింది ఆ తల్లి మనసు.

"మా నాయన కాదూ? ఏం జరిగిందో చెప్పరా రమణా! జాతరకి వెళ్ళలేదా?" అనడిగింది.

చివాలున లేచి కూర్చున్నాడు రమణ. అతని ముఖం కందగడ్డలా వుంది. "జాతర నుంచే తిరిగొస్తున్నాను. స్నేహితుల ముందు పెద్ద అవమానం జరిగింది నాకు" అన్నాడు విసురుగా.

"అసలేం జరిగిందో చెప్పరా" అందామె అయోమయంగా.

"స్నేహితులతో కలిసి జాతరలో తిరుగుతూంటే నాన్న కనిపించాడు" చెప్పాడు. "మిఠాయి కొట్టుపెట్టి అమ్ముతున్నాడు"

"అయితే?" అర్థం కాలేదామెకు.

"స్నేహితులు ఎదుట సిగ్గుతో తల కొట్టేసినట్టయింది నాకు" అన్నాడు కోపంగా. "తెలిసినవాళ్ళంతా వచ్చే చోటని తెలిసీ జాతరలో దుకాణం ఎందుకు పెట్టాలి?"

నిర్ఘాంతపోయింది నూకాలు. కొడుకు మీద విపరీతమైన కోపం వచ్చిందామెకు, భర్త వృత్తిని వాడు కించపరచి మాట్లాడుతున్నందుకు. తమ జీవనాధారాన్ని తేలికచేసి మాట్లాడుతున్నందుకు. కొడుకుది అమాయకత్వమో, అజ్ఞానమో తెలీలేదు. 'చదువు వాడికి ఇంగితం నేర్పలేదా? నేల విడిచి సాము చేయమన్నదా?' అన్న శంక రేగింది ఆమె మదిలో. హఠాత్తుగా ఆమె ఆలోచనలు జారుడుబండ ఎక్కి గతంలోకి జర్రున జారిపోయాయి. ఆమె ప్రమేయం లేకుండానే.

❋ ❋ ❋

పేద కుటుంబంలోంచి వచ్చిన నూకాలు పద్దెనిమిదేళ్ళు వచ్చేసరికి వయసుతో పాటూ కన్న కలలతో, కన్నె కలలతో కొత్త పెళ్ళి కూతురుగా అత్తారింట్లో అడుగుపెట్టింది. అప్పల్రాజు మేనత్త కొడుకే. బావ మరదళ్ళకు ఒకరిపై ఒకరికి ప్రేమానురాగాలు ఎక్కువే. అందుకే నూకాలు తండ్రి దృష్టిలో అప్పల్రాజు తాడూ, బొంగరమూ లేనివాడైనా ఆ పెళ్ళి ఆగలేదు. అత్తవారిదీ అంతంత మాత్రపు కుటుంబమే అయినా ప్రేమలకు, ఆప్యాయతలకు, అభిమానాలకూ లోటు లేదు. నూకాలు మేనత్త జంతికలూ, చేగోడీలూ చేసిస్తే మామగారు వాటిని జంగిడిలో పెట్టుకుని వెళ్ళి అమ్ముకొచ్చేవాడు. అప్పల్రాజు పొలం పనులకు వెళ్ళేవాడు. నూకాలు అత్తకు సాయం చేయడమేకాక ఒకటి, రెండిళ్ళలో పనులకు కుదిరింది.

కొన్నాళ్ళకు తండ్రి ఆరోగ్యం దెబ్బతినడంతో జంతికిల జంగిడీ అప్పల్రాజు భుజమెక్కింది. మునుపటిలా వీధులు తిరక్కుండా స్కూళ్ళ దగ్గరా, పార్కుల దగ్గరా కూర్చుని అమ్మసాగాడు. అంతలో తండ్రి పోవడమూ, నూకాలు నీళ్ళు పోసుకోవడమూ జరిగాయి. అప్పటికే వ్యాపారంలో కొంతవరకు నిలదొక్కుకున్న అప్పల్రాజు మిఠాయి కూడా చేసి అమ్మనారంభించాడు. నెలలు వచ్చినా ఓ మూల కూర్చోకుండా మిఠాయిలను తయారు చేయడంలో మేనత్తకు సాయం చేస్తూండేది నూకాలు. నెలలు నిండగానే పండంటి పిల్లాడ్ని కంది. రమణ అని పేరు పెట్టుకున్నారు.

రమణకు మూడో ఏడు వచ్చేసరికి మేనత్త కాలం చేసింది. నూకాలు తల్లిదండ్రులు పోయి అప్పటికే ఏడాదయిపోయింది. పిల్లాడు పెరుగుతున్నాడు. బళ్ళో వేశారు. నూకాలు దగ్గర కూర్చుని శ్రద్ధగా చదివించేది. వాడూ బుద్ధిగా చదువుకుని మంచి మార్కులతో ఒక్కో క్లాసే పాసవుతుంటే తెగ మురిసిపోయేవారు

---

# గురుర్దేవో మహేశ్వరః
# మీ సమస్యలకు పరిష్కారాలు
### "వేమనారాధ్యస్వామి"

*ప్రస్తుత నివాసమునందుండి స్థల మార్పు జరుగు అవకాశమున్నదా? గృహ నిర్మాణము ఏమైనా వున్నదా? తెలియజేయగలరు.*
*– జి. ప్రభాకరరావు, విశాఖపట్నం*

మీరు ప్రియదత్త పత్రికలు సరిగా చూసినట్లు లేదు. మీ ప్రశ్నలకు ఇదివరకే సమాధానం ఇవ్వడమైనది. ఈ శీర్షికకు ప్రశ్నలు పంపేవారు, తమ ప్రశ్నలకు సమాధానాల కొరకై ప్రియదత్త పత్రికలు పరిశీలించుకోవాల్సి ఉంటుంది. కనీసం మీ ప్రశ్నకు సమాధానం వచ్చేంతవరకైనా ఈ పరిశీలన తప్పదు. అడిగిన ప్రశ్ననే మళ్ళీ మళ్ళీ అడిగినవాళ్ళే అడుగుతుండడంవల్ల ఏమాత్రం ప్రయోజనం ఉండదు. అడిగిన ప్రశ్నలకే మళ్ళీమళ్ళీ సమాధానాలు ఇవ్వబడవు.

***మా అబ్బాయి జయంత్ 10 వ క్లాసు పాస్ అయ్యాడు. తరువాత చదువులో పూర్తిగా శ్రద్ధ తగ్గిపోయి చెడు స్నేహాలను అలవాటు చేసుకొని ఏవిధంగానూ పనికిరాకుండా ఉన్నాడు. మా అబ్బాయి ఎప్పుడు బాగుపడతాడు, బిజినెస్‌లో రాణిస్తాడా? ఇతని భవిష్యత్ గురించి మాకు బెంగగా ఉంది. ఇంట్లో మనశ్శాంతి కరువైంది. దయవుంచి అతను ఏ విధంగా బాగుపడుతాడు, ఎప్పటికి బాగుకాగలడు.***
***– కె. పంకజ, హైదరాబాద్***

పిల్లల్ని చిన్నప్పట్నుంచీ గారాబంగా పెంచడం, వాళ్ళు పెద్దయ్యాక వాళ్ళ అలవాట్లనూ, పొరపాట్లనూ చూసి గాబరా పడడం చాలామంది తల్లిదండ్రులకు అలవాటుగా మారింది. కొంతకాలం ఓపిక పట్టండి. అతని తప్పు అతను తెలుసుకొనే రోజు వస్తుంది. అతను అలవాట్ల నుంచి బయటపడేవరకూ, అతని చదువుకు తగిన ఉద్యోగం, చిన్నదైనాసరే కొన్నేళ్ళపాటు చేయించండి. అంతేగానీ, వ్యాపారంలో దించి, అనవసరంగా అతణ్ణి తన అలవాట్లను పెంచుకునే అవకాశం కలిగించకండి. ఇలా చేయడం వలన, అతనిలో తప్పక మార్పు వస్తుంది. దిగులు పడకండి.

***ఈ శీర్షికకు ప్రశ్నలను పంపేవారు, తమ పేరు, చిరునామా, పుట్టిన తేదీ, సమయం, నక్షత్రం, నివసించే ప్రాంతం వివరంగా రాసి ప్రియదత్త సకుటుంబ సచిత్ర వార పత్రిక, 103/1, లజ్ చర్చి రోడ్, మైలాపూర్, చెన్నై – 600 004. చిరునామాకి పంపండి.***
***– ఎడిటర్***

---

అప్పల్రాజు, నూకాలూను. తమ నోళ్ళు కట్టుకునీ, కడుపులు మాడ్చుకునీ వాడ్ని చదివించారు.

రమణ డిగ్రీకొచ్చేసరికి అప్పల్రాజు వ్యాపారంలో కొంత ఎదిగాడనే చెప్పాలి. మునుపటిలా జంగిడీలు కాక, సంతలలో మిఠాయి దుకాణాలు పెట్టడం ఆరంభించాడు. రోజూ తెల్లవారుఝామునే పొరుగూళ్ళలోని సంతలకు సైకిల్ మీద సరుకు తీసుకువెళ్ళి దుకాణం పెట్టుకుని అమ్మేవాడు.

రమణ బి.ఏ. పూర్తి చేసి ఏమ్మె చదువు తానంటే కాదనలేదు అప్పల్రాజు. నూకాలుకి మాత్రం కొడుకు ఏదైనా ఉద్యోగం చేసి తండ్రికి వెసులుబాటు కలిగిస్తే బావుండుననిపించింది. అప్పల్రాజుకీ వయసు మీద పడుతోంది. మునుపటి శక్తి సన్నగిల్లిపోతోంది. సంతల పేరు చెప్పి నిత్యమూ మైళ్ళకొద్దీ దూరాలు సైకిల్ తొక్కుకుంటూ వెళ్ళడంతో అతని ఆరోగ్యం దెబ్బతింది ఆ మధ్య. దానికి తోడు పెద్ద చదువులు పేరు చెప్పి ఫీజులకు, పుస్తకాలకు, దుస్తులకు, ఇతర అవసరాలకూ ఆర్థికంగా తట్టుకోవడం కష్టమవుతోంది. అయినా తమ కష్టాలు, ఇబ్బందులూ కొడుకు దాకా వెళ్ళకుండా జాగ్రత్తపడుతున్నారు దంపతులు. మొగుడి అవస్థ చూశ్శేక ఇంకా పై చదువులనకుండా ఏదైనా ఉద్యోగం చూసుకొమ్మని కొడుక్కి చెప్పాలనుకుంది నూకాలు. కానీ, అప్పల్రాజు ఆమెను వారించాడు. ఫలితంగా రమణ ఎమ్మే కూడా పూర్తిచేశాడు.

ఆ తరువాత ఎంప్లాయ్‌మెంట్ ఆఫీస్‌లో పేరు నమోదు చేసుకుని ఉద్యోగాల వేటకు ఉపక్రమించాడు రమణ. తన చదువుకు తగిన పోస్టులకు 'అప్లయ్ చేశాడు. 'అప్లయ్ అప్లయ్ నో రిప్లయ్' అన్న జోక్ జీవిత సత్యమై

ఇంటింటి పజ్యాలు

ఆరుద్ర





## సరళీస్వరాలు-వక్రభ్రమణాలు

హార్మణీ వాయిస్తూ పాడే వీధి
గాయకుడు
అవుతాడా ఎప్పటికైనా కాంగ్రెసు
నాయకుడు
ఆనాడు రేడియో పెడుతుంది
హార్మణీకి సమస్కారం
ఆనాడేనా తొలగిస్తుందా ఈనాటి
బహిష్కారం
వింటున్న రేడియో మానేసి మా
సుబ్రమనియం
వింటాడు వీధిగాయకుడి
హార్మోనియం
ఏ తత్సమయంలో ఏతద్వాద్యం
ఏవన్మందికీ ఎంతెంతో హృద్యం
మా పొరిగింటి అమ్మాయి హార్మణీ
పాఠం
మా చెవుల్లో బాదుతున్న
ఇనుపగూఠం
ఆ సంగీత బుల్‌డోజరు హోరు
ముంచడానికి మా సుబ్రమణ్యం
అంటాడు మనకు ఆకాశవాణి
సంగీతమే శరణ్యం.

వెక్కిరించింది. లెక్చరర్ ఉద్యోగం కాదుగదా, కనీసం గుమాస్తా పని కూడా అందుబాటులో లేకుండా పోయింది. యూనివర్సిటీ వదిలిన రెండేళ్ళ తరువాత అతను తెలుసుకున్న సత్యం ఏమ్మే నథింగనీ, డాక్టరేట్‌ల పరిస్థితీ అంతకంటే మెరుగ్గా లేదనీను. మెరిట్‌ని అణగదొక్కి లంచాలు, సిఫార్సులూ రాజ్యమేలుతున్నాయనీను.

కొడుకుతో పాటు అప్పలరాజు, నూకాలు కూడా అమిత నిరుత్సాహానికి గురయ్యారు పెద్ద చదువులు చదివినా ఉద్యోగం దొరకనందుకు. ఉద్యోగం రాలేదన్న బాధకంటే, కొడుకు ఏమైపోతాడోనన్న బెంగే ఎక్కువయిపోయింది వారికి, రమణ వరుస చూస్తుంటే.

❋ ❋ ❋

కొడుకు డిగ్రీలు చదివినా, కష్టం తెలీకుండా పెరిగి పెద్దయినా, మంచి దుస్తులు ధరించి దొరబాబులా తిరిగినా – అదంతా అప్పలరాజు జంగిడీలు మోసుకుని, సంతల్లో మిఠాయి అమ్ముకుంటేనే సంభవమయింది. ఆ విషయం పూరంతా తెలుసు, వాడికీ తెలుసు. అటువంటిది, ఈనాడు మరిడమ్మ జాతరలో తండ్రి మిఠాయి కొట్టు పెట్టడం కొడుక్కి నామోషీ అనిపించిందంటే నూకాలు వొళ్ళు వుడికిపోయింది. వాణ్ణి చాచిపెట్టి లెంపకాయ కొట్టాలనిపించింది. కానీ, అమ్మ మనసు ఆమె ఆవేశానికి అడ్డుకట్ట వేసింది. కొడుకును పెనవేసుకున్న నిరాశ, అసంతృప్తీ, అశాంతీ స్పృహకు వచ్చాయి. ఎమ్మే పాసయి రెండేళ్లయినా ఏ వుద్యోగమూ దొరకలేదన్న డిప్రెషన్‌లో వున్నాడు వాడు. అందుకే ప్రతి చిన్నవిషయమూ వాడికి విసుగూ, చిరాకూ కలిగిస్తున్నాయి.

ఏవో చెప్పి కొడుకును సముదాయించింది నూకాలు. మొగుడికి ఆ విషయం చెప్పలేదు, వింటే బాధపడతాడని. కొడుకు కష్టాలు తీరాలంటే వాడు తిరుపతి వెళ్ళొస్తే బావుంటుందనిపించింది. అందరూ వెళ్ళడానికి డబ్బుల్లేక కొడుకును ఒక్కణ్ణి పంపాలనుకున్నారు.

“ఏడుకొండలవాడు మన ఇలవేల్పు. ఆ స్వామిని దర్శించుకొచ్చాకే నువ్వు కడుపున పడ్డావు. తిరుపతి వెళ్ళి తల నీలాలు సమర్పించుకుని స్వామి దర్శనం చేసుకుని రా. నీకు ఉద్యోగం తప్పకుండా దొరుకుతుంది” అంది నూకాలు కొడుకుతో.

గుండు కొట్టించుకోవడమంటే గుండె గతుక్కుమన్నా, అలా చేస్తే స్వామి తనకో ఆధారం చూపిస్తాడేమోనన్న ఆశ, విశ్వాసం మదిలో మెదలడంతో సరేనన్నాడు రమణ.

❋ ❋ ❋

తిరుమలలో తల నీలాలు సమర్పించుకుని, ఏడు గంటలపాటు క్యూలో నిలుచుని ఏడుకొండలవాడి దర్శనం చేసుకుని కొండ దిగి వచ్చాడు రమణ. తిరుపతిలో గోవిందరాజుల వారి దర్శనం కూడా చేసుకున్నాడు. తిరుచానూరు వెళ్ళి పద్మావతి దేవిని దర్శించి వచ్చి, తిరుగు ప్రయాణానికి రైలెక్కాడు. ఇప్పుడేదో తెలియని సంతృప్తిగా, మనసు తేలికగా అనిపించింది అతనికి.

“స్వామిని మనసారా మొక్కుకున్నాను. అమ్మ చెప్పినట్టు ఇంతటితో నా కష్టాలు తీరి నాకు ఉద్యోగం వస్తుందా? స్వామి నన్ను కరుణిస్తాడా?” అన్న ఆలోచన, ఆశా మదిలో మెదులుతూనే వున్నాయి అతనికి త్రోవ పొడవునా.

కంపార్ట్‌మెంటంతా ప్రయాణీకులతో సందడిగా వున్నా రైలుతో పోటీ పడలేక వోటమిని వొప్పుకుని వెనుకబడిపోతున్న చెట్లూ, చేమలూ, టెలిగ్రాఫ్ స్తంభాలూ, ఎలక్ట్రిక్ పోల్సూ కిటికీలోంచి సాలోచనగా చూస్తూ వుండిపోయాడు రమణ.

ఓ కుర్రాడు వచ్చి మొండి చీపురుతో చెత్తా చెదారాలను పోగుచేసి సీట్ల కింద ఉన్న సామాన్లను సర్ది నేలంతా శుభ్రంగా తుడవనారంభించాడు. రమణ లేచి టాయ్‌లెట్‌కి వెళ్ళాడు. అతను బయటకు వచ్చేసరికి చెత్తంతా తుడిచిన కుర్రాడు తుడవడం అయిపోయినట్లుంది, ప్రయాణీకుల దగ్గర చేయి చాచి డబ్బులు అడుక్కుంటున్నాడు. ఇచ్చేవారు ఇస్తున్నారు, లేనివాళ్ళు మొండిచేయి చూపిస్తున్నారు.

ఆ కుర్రాడు వాష్‌బేసిన్ దగ్గరకొచ్చి నిలుచుని పైసలు లెక్క చూసుకుంటున్నాడు. అడక్కపోయినా తానూ ఓ రూపాయి ఇచ్చి వాడివంక పరిశీలనగా చూశాడు రమణ. తనకంటే మూడు, నాలుగేళ్ళు చిన్నవాడు కావచ్చును. నిక్కరు తొడిగినందున కాబోలు ఇంకా చిన్నగా కనిపిస్తున్నాడు. మాసిన ఖాకీ నిక్కరు, దుమ్ము కొట్టుతున్న పాత చొక్కా వున్నాయి వాడి వొంటి మీద. మెళ్ళోని కాశీ తాడుకు ఆంజనేయస్వామి బిళ్ళ వేలాడుతోంది. తైల సంస్కారంలేని జుత్తు. చేతిలో పాత, మొండి చీపురు ఎందుకో వాడి వివరాలు తెలుసుకోవాలనిపించింది.

“నీ పేరేమిటి?” అనడిగాడు. “రాఘవ” అని జవాబిచ్చాడు వాడు.

“ఇదేం పని? నువ్వు చదువుకోలేదా?” అనడిగాడు.

“చదువుకుంటే మాత్రం వేరే పని

దొరుకుతుందేంటండీ?" అంటూ ఎదురు ప్రశ్న వేశాడు వాడు.

అటువంటి ప్రశ్నను వాడి నుంచి ఎదురు చూశ్శేదేమో. కొద్దిగా తొట్రుపాటు చెందాడు రమణ.

మళ్ళీ వాడే అన్నాడు "ఇంటర్ వరకూ చదువుకున్నానండి. ఉద్యోగానికి ఆ చదువు చాలదని కొందరంటే, కూలిపనికి చదువుకు న్నోళ్ళు పనికిరారని మరి కొందరు తోలే శారండి."

నిర్ఘాంతపోయాడు రమణ. వాడి పలుకుల్లోని వాస్తవం కన్నులకు కట్టినట్లుంది. "అందుకని ఇంటర్ చదివిన వాడివి ఈ మురికి పని చేస్తున్నావా?" అన్నాడు సాశ్చర్యంగా.

"ఇది మురికి పని కాదండి, మురికి తుడిచే పని. అయినా ఇందులో తప్పేముందండీ? ఏ తప్పుడు దారీ తొక్కకుండా పొట్టకోసం న్యాయంగా పాటుపడుతున్నాను. ఎవ్వరూ పని వ్వకపోతే ఇలా స్వయం ఉపాధి కల్పించు కున్నాను. కంపార్ట్‌మెంటులోని చెత్తంతా తుడిచి శుభ్రం చేసి తృణమో పణమో పుచ్చుకుని భుక్తి గడుపుకుంటున్నాను" వివరించాడు ఆ కుర్రాడు.

"కానీ చదువుకునీ, ఈ పని చేయడానికి నీకు చిన్నతనంగా లేదూ?" విస్తుపోయాడు రమణ.

"కాయకష్టంతో చేసే ఏ పనయినా గౌరవ నీయమేనండీ బూతూ, అవినీతి కానంత వరకూను. నాకు చేతనైన పని నేను చేయ దంలో చిన్నతనమేముందండీ?" అనేసి పక్క కంపార్ట్‌మెంటుకుకి వెళ్ళిపోయాడు వాడు.

రమణ తన సీటుకి తిరిగొచ్చి, ఆ విషయమే ఆలోచిస్తూ వుండిపోయాడు.

❋ ❋ ❋

కొడుకు తెచ్చిన తిరుపతి ప్రసాదం ఆనందంగా కన్నులకద్దుకుని తిన్నారు అప్పలరాజు, నూకాలూను.

"మంగలోళ్ళు తలకు నాట్లేవీ పెట్టలేదు గదా?" అంటూ ఆప్యాయంగా కొడుకు గుండు తడిమి చూసింది నూకాలు.

"లేదు లేవే" అన్నాడు రమణ.

"దర్శనం బాగా అయిందా?" అని పరామర్శించాడు అప్పలరాజు.

"వూ" అన్నాడు రమణ.

కొడుకెందుకో అన్యమనస్కంగా వున్నట్టు గ్రహించిన నూకాలు. "ఎంకన్నబాబు దర్శనం చేసుకుని వచ్చావుగా, తొరలోనే నీకు వుద్యోగం తప్పక వస్తుందిరా రమణా!" అంది గంపెడంత విశ్వాసంతో.

"అమ్మా! రేపట్నుంచి నేను నాన్నతో సంత లకు వెళ్ళాలనుకుంటున్నాను" అన్న కొడుకు పలుకులకు వులిక్కిపడ్డారు తల్లీ, తండ్రీను.


నూకాలు తెల్లబోయి, "ఏమిట్రా నువ్వు నేదీ?" అంది.

"ఔనే మిఠాయి వ్యాపారంలో నాన్నకు సాయం చేస్తానంటున్నాను" అన్నాడు రమణ నెమ్మదిగా.

నోరావలించుకుని వుండిపోయాడు అప్పలరాజు.

## మళ్ళీ 'జగ్గూభాయ్' అలజడి!

అట్టహాసంగా ప్రారంభమైన రజనీ కాంత్ సినిమా జగ్గూభాయ్ చాలా కాలం నుంచి ఉలుకూ పలుకూ లేకుండా పోయింది. రజనీకాంత్ నిర్ణయాలకు తగ్గట్లే



ఈ సినిమా కూడా ఆగిపోయినట్లేనని ఆయన అభిమానులే నిరాశ చెందారు. కానీ మళ్ళీ ఈ సినిమా సెప్టెంబర్ నుంచి షూటింగ్ ప్రారంభమవుతున్నట్లు తెలుస్తోంది. అభిమా నుల ఒత్తిడి వల్లే త్వరగా షూటింగ్ ప్రారం భించాలని రజనీకాంత్ నిర్ణయం తీసుకు న్నట్లు తెలుస్తోంది.

"నాన్న ఆరోగ్యం కూడా బావుండడం లేదుగా ఆ మధ్య. ఇకపైన ఆ పని నేను చూసుకుంటాను" అన్నాడు రమణ మళ్ళీ.

"మరి ఉద్యోగమో?" అంది నూకాలు.

"రాని వుద్యోగం కోసం అర్రులు చాస్తూ చాలా సమయమే వృథా చేసేశాను ఇప్పటికి. నాన్నకు తోడుగా వుండి, మిఠాయి వ్యాపారం చూసుకుంటాను."

చిత్తరువే అయింది నూకాలు. మరిడమ్మ జాతరలో తండ్రి దుకాణం పెడితే తనకు అవ మానమయిందంటూ అలిగిన కొడుకేనా ఇది? అన్న సందేహం కలిగింది. వాడి ఆలోచనకు సంతోషించాలో, విచారించాలో బోధపడలే దామెకు.

అప్పలరాజు నోరు విప్పాడు. "నీకేమైనా మతిపోయిందట్రా చంటోడా? అంత చదువూ చదివి సంతలో మిఠాయి కొట్టు పెడతా నంటావేమిటీ?" అన్నాడు విస్మయంతో.

"ఔన్నాన్నా, ఏమ్మే చదివిసంతలో మిఠాయి వ్యాపారం చేయకూడదని రూలు లేదుగా? నిజమే, నా చదువుకు తగ్గ ఉద్యోగం వస్తుందని ఆశించాం. రెండేళ్ళపాటు ఎదురు చూశా కూడాను. రాలేదు. వస్తుందో రాదో కూడా తెలీని దాని కోసం విచారిస్తూ కాలం వృథా చేసుకునే కంటే, మనకు అందుబాటులో వున్నదాన్ని, చేతనైన పనినీ చేసుకోవడం తప్పు కాదుగా? అందుకే బాగా ఆలోచించుకునే ఈ నిర్ణయానికి వచ్చాను" దృఢనిశ్చయంతో అన్నాడు రమణ. "అమ్మ సరుకు తయారుచేస్తే నేను సంతలకు తీసుకెళ్ళి అమ్ముకొస్తాను. నువ్వు ఇంటిదగ్గరే ఓ చిన్న మిఠాయి కొట్టు పెట్టుకుని కూర్చుందువుగాని. మనకు సాయంగా ఒకరిద్దరు కుర్రాళ్ళను కూడా పనిలో పెట్టుకోవచ్చును. అలా చేస్తే త్వరలోనే మన వ్యాపారం వృద్ధిచెందడమే కాక, ఇతరులక్కూడా జీవనోపాధి కల్పించినట్టవు తుంది." ఆ మాటలంటూంటే తన కళ్ళను కప్పిన చీకటి పొరలను తొలగింపజేసిన రైల్లోని 'చెత్త' కుర్రాడు మదిలో మెదిలాడు రమణకు.

కొడుకు పలుకులు నూకాలు, అప్పలరాజుల వీనులలో తేనెలు పోశాయి. గోడ మీది ఫోటోలో చిద్విలాసంగా చిరునవ్వులొలికిస్తున్న ఏడుకొండలవాడికి అప్రయత్నంగా చేతులు జోడించింది నూకాలు. తరువాత ప్రేమాను రాగాలతో కొడుకును కావలించుకుని నుదుటి మీద ముద్దుపెట్టుకుంది. ❋